క్లుప్తంగా

సుబ్రమణ్యేశ్వరుడికి అభిషేకం పూజలు



సుబ్రమణ్య స్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నందలూరు : నందలూరు రైల్వే కేంద్రంలోని రైల్వే ఇన్‌స్టిట్యూట్ పక్కనే వెలసిన వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో గురువారం స్కంద షష్ఠి సందర్భంగా సుబ్రమణ్య స్వామికి అభిషేకం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ పూజారి సరసా రవికుమార్ శర్మ ఆధ్వర్యంలో పెద్దఎత్తున భక్తులు భక్తి శ్రద్ధలతో అభిషేక కార్యక్రమంలో పాల్గొని వారి మొక్కులు తీర్చుకున్నారు. ఈ నేపథ్యంలో స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు



నల్లగంగమ్మ సన్నిధిలో హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

సంబేపల్లె : మండల పరిధిలోని దేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయంలో మే నుంచి జూలై 10వతేదీ వరకు భక్తులు సమర్పించిన హుండీ ఆదాయాన్ని గురువారం ఆలయ అధికారులు లెక్కించారు. భక్తులు వేసిన కానుకల ద్వారా ఆలయానికి రూ. 3,37,806ల ఆదాయం వచ్చినట్లు ఈఓ కొండారెడ్డి తెలిపారు. ఆదాయాన్ని ఆలయానికి సంబంధించిన బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు వెల్లడించారు. లెక్కింపు ప్రక్రియ ఆలయ ఈఓ, సిబ్బంది, పోలీసుల పర్యవేక్షణలో జరిగింది.

రాష్ట్ర కాపునాడు కార్యదర్శిగా సుబ్రమణ్యం



నియామక పత్రం అందుకుంటున్న కటికం సుబ్రమణ్యం

రైల్వేకోడూరు అర్బన్ : ఏపీ, తెలంగాణ రాష్ట్రాల కాపునాడు రాష్ట్ర కార్యదర్శిగా కటికం సుబ్రమణ్యం నియమితులయ్యారు. తన నియామకం పట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నారాయణస్వామికి గురువారం ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపుల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. నూతన కమిటీలను నియామకం చేసి కాపునాడు అభివృద్ధికి సహకారం అందిస్తానని చెప్పారు.

వ్యాక్సినేషన్ ప్రక్రియ పరిశీలన



వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

సంబేపల్లె : మండలంలో జరుగుతున్న బీసీజీ వ్యాక్సినేషన్ ప్రక్రియను వ్యాక్సిన్ రాష్ట్ర పర్యవేక్షకుడు రవీంద్ర కుమార్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శైలజలు పరిశీలించారు. గురువారం మండల పరిధిలోని గున్నికుంట్ల పంచాయతీలో గురువారం అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ ప్రక్రియను పరిశీలించి, అనంతరం గున్నికుంట్ల ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందితో సమావేశమై సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్ నగేష్, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

రక్తదానం



రక్తదానం చేస్తున్న విజయకుమార్‌రాజు

రాయచోటి అర్బన్ : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో గురువారం అనారోగ్య పీడితురాలికి రక్తదానం జరిగింది. స్థానిక అమీన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుగుణమ్మ రక్తం అవసరం ఏర్పడింది. ఆమె బంధువులు లయన్స్ క్లబ్ సభ్యులను సంప్రదించగా స్పందించిన క్లబ్ సభ్యులు కొండూరు విజయకుమార్ రాజుతో రక్తదానం చేయించారు. కార్యక్రమంలో క్లబ్ జీఎంటి కన్వీనర్ హరినాథరెడ్డి, జోన్ ఛైర్మన్ మహమ్మద్, సభ్యులు ఇందాద్ అహమ్మద్, హరీష్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

జనాభా పెరుగుదలతో సమస్యలు అధికం

- జనాభా నియంత్రణకు అందరూ సహకరించాలి
- స్కూళ్లు, కళాశాలలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు

రాయచోటి జగదాంబ సెంటర్ : అంతర్జాతీయ జనాభా దినోత్సవ కార్యక్రమాన్ని రాయచోటిలో నిర్వహించారు. పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం అర్థశాస్త్ర విభాగ అధిపతి బి.ఈశ్వరయ్య ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హర్షలతా పంకజ్ జనాభా పెరుగుదల పైన ఏర్పడే దుష్ఫలితాలను గుర్చి పిల్లలకు వివరించారు. హిస్టరీ అధ్యాపకులు గుర్రప్ప మాట్లాడుతూ అధిక జనాభా వల్ల ఏర్పడే సమస్యలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పి.కొత్తపల్లెలో ర్యాలీ

సిద్దవటం : జనాభా నియంత్రణకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని వైద్యాధికారులు ప్రజలను కోరారు. గురువారం మండలంలోని పి.కొత్తపల్లెలో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పి. కొత్తపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ రంగలక్ష్మి మాట్లాడుతూ జనాభాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సూచనలు, సలహాలు తీసుకోవాలని అన్నారు. అంతే గాకుండా తల్లి బిడ్డ శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భధారణ, బిడ్డకు బిడ్డకు ఎడమ గురించి తెలియజేశారు. అధిక జనాభా వల్ల నాణ్యమైన వైద్యం, విద్య, ఆరోగ్యం, సరైన గృహ వసతి, పౌష్టికాహారం అందరికీ అందుబాటులో ఉండవని, ప్రకృతి వనరులు త్వరగా అంతరించి పోయే అవకాశం ఉందని ఆమె అన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సూపర్‌వైజర్ రామ్మోహన్, స్టాఫ్ నర్సు రాజమ్మ, ఫార్మసిస్టు ప్రకాష్, ఎఫ్ఎన్ఓ హరిత, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



గాలివీడు : ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఆదర్శ పాఠశాలలో..

చిన్నమండెం : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జాతీయ సేవా పథకం-1,2 విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించినట్లు బాధ్య ప్రిన్సిపల్ నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రకృతి వనరులు పెరగడం లేదని, ఆహారకొరత, సహజ వనరుల లోటు, నిరుద్యోగం, అవినీతి, వాతావరణ కాలుష్యం విపరీతంగా పెరుగుతోందని ఆయన తెలియజేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో ర్యాలీ నిర్వహించి వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ నాగనవీన్‌కుమార్, సుబ్బరాయుడు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అధిక జనాభాతో అభివృద్ధికి ఆటంకం

గాలివీడు : అధిక జనాభాతో అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని వైద్యాధికారిణి స్రవంతిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నూలివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంఈఓ పిల్లి నాగరాజుతో కలిసి అంతర్జాతీయ జనాభా దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. జనాభా సమస్యలు, కుటుంబం నియంత్రణ ప్రాముఖ్యత మాతా, శిశు ఆరోగ్యం, గర్భ నిరోధక సాధనాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అంతేగాక పెరుగుతున్న జనాభా వనరులను దెబ్బతీస్తోందని, నిరుద్యోగం, పేదరికం వంటి సమస్యలు సమాజానికి పెద్ద సవాళ్లుగా మారుతున్నాయని అన్నారు. జనాభా నియంత్రణకు అందరూ స్వచ్ఛందగా కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ దేవేంద్రారెడ్డి, ఎంపీహెచ్ఈఓ శ్రీనివాసులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



సిద్దవటం: పి. కొత్తపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు



రాయచోటి జగదాంబ సెంటర్: మాట్లాడుతున్న కళాశాల అధ్యాపకులు ఈశ్వరయ్య



చిన్నమండెం: ర్యాలీగా వస్తున్న ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు



పుల్లంపేట: కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న డాక్టర్ సానే శేఖర్

వైద్యుడు సానే శేఖర్‌కు ప్రశంసాపత్రం

పుల్లంపేట : జాతీయ జనాభా నియంత్రణ దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఈ ఆపరేషన్లు అధికంగా చేసినందుకు గాను గురువారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ చేతులమీదుగా డాక్టర్ సానే శేఖర్ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

జనాభా నియంత్రణకు చర్యలు చేపట్టాలి

నందలూరు : జనాభా నియంత్రణకు చర్యలు చేపట్టాలని మండల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శరత్ కమల్ సూచించారు. గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఆడపూరులోని అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో బాలికలకు జనాభా పెరుగుదల, వాటివల్ల వచ్చే నష్టాలు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన జనాభా పెరుగుదలపై అవగాహన కల్పించారు. అనంతరం సీహెచ్ఓ వెంకటనారాయణ అతిసార వ్యాధి, ఓఆర్ఎస్, జింక్ మాత్రలు గురించి, ఎంఎల్‌హెచ్‌పీ ఆరీఫ్ సికిల్ సెల్ అనిమియా, హ్యాండ్ వాష్ పద్ధతులు గురించి అవగాహన కల్పించారు.

పారిశుధ్యం, తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ

- సంపద సృష్టి కేంద్రాలను వినియోగంలోకి తేవాలి
- పంచాయతీ కార్యదర్శులతో డీపీఓ ధనలక్ష్మి

రాయచోటి అర్బన్/రాయచోటి రూరల్ : గ్రామాలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి అన్నారు. గురువారం మండల పరిషత్ సభా భవనంలో ఆమె గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు, డయేరియా, డెంగీ తదితర వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. ఎక్కడ నీటి నిల్వలు లేకుండా చూడడంతోపాటు అపరిశుభ్రతను యుద్ధప్రాతిపదికన తొలగించాలన్నారు. ముఖ్యంగా తాగునీరు ఎక్కడ కలుషితం కాకుండా ప్రజలకు సరఫరా చేయాలన్నారు. చెత్తనుండి సంపద తయారీ కేంద్రాలను తప్పనిసరిగా వినియోగంలోకి తేవాలన్నారు. తద్వారా పంచాయతీల ఆదాయాన్ని పెంపొందించుకోవాలంటూ సూచించారు.



వరిగ పంచాయతీలోని సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీఓ

వివిధ రకాల పన్నుల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పన్నుల రాబడితో గ్రామ పంచాయతీల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పీఆర్ వన్ యాప్ నిర్వహణపై సమీక్షించి పంచాయతీ కార్యదర్శులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం వరిగపాపిరెడ్డి గారిపల్లె గ్రామ పంచాయతీలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. వెంటనే సంపద తయారీ కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలంటూ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఆమె వెంట ఎంపీడీఓ సురేంద్రనాథ్, ఈఓపీఆర్‌డీ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

క్లబ్ సేవలను విస్తృతం చేయాలి

రాజంపేట రూరల్ : నూతన ఎన్నికై న క్లబ్ కార్యవర్గం సేవలు విస్తృతం చేయాలని క్లబ్ జిల్లా గవర్నర్‌లు భయ్యా రవికుమార్, కె.చిన్నపరెడ్డి, చంద్రప్రకాష్‌లు సూచించారు. మండల పరిధిలోని పోలి సమీపంలో ఉన్న ఎస్ఎస్ కల్యాణ మండపంలో బుధవారం రాత్రి లయన్స్ క్లబ్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అనంతరం రాజంపేట లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుని వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా క్లబ్ నూతన కమిటీ అధ్యక్షుడిగా రంగరాజు నరసింహరాజు, కార్యదర్శిగా పిడికిటి నాగేశ్వరరావు, కోశాధికారిగా నరసింహరావు, సభ్యులను ఎన్నికయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ ప్రతినిధుల బాధ్యతల గురించి గవర్నర్‌లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు, ప్రతినిధులు పిడికిటి నాగేశ్వరరావు, షేక్ అబ్దుల్లా, డాక్టర్ సుధాకర్, డాక్టర్ సంగరాజు బాలరాజు, డాక్టర్ నవీన్‌కుమార్, డాక్టర్ విజయకుమార్, వై.నరసింహరాజు, రీజన్ చైర్మెన్ సంభావ వెంకటరమణ, రామచంద్రరాజు, విజయకుమార్‌రాజు, షేక్ నాసిరుద్దీన్, విశ్వానాథరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట నూతన కమిటీ

షేక్ అబ్దుల్లాకు సేవా రత్న పురస్కారం

మానవతావాది, గొప్ప సేవా సంఘ సంస్కర్త, వివిధ స్వచ్ఛంద సేవలలో పనిచేసి సేవలందించిన పట్టణానికి చెందిన షేక్ అబ్దుల్లాకు లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట, విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా వారి సేవలకు మెచ్చి సేవా రత్న అవార్డును అందజేశారు. అనంతరం విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడుతోపాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అబ్దుల్లా సేవలను కొనియాడారు.

మౌలిక వసతుల కల్పనపై దృష్టి

రాయచోటి అర్బన్ : పట్టణ ప్రజలకు మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టిని సారించాలని మున్సిపల్ కమిషనర్ వాసుబాబు అన్నారు. గురువారం వారు మున్సిపల్ పరిధిలోని ఇందిరమ్మకాలనీ, పాతగొల్లపల్లె తదితర ప్రాంతాలలో మున్సిపల్ అధికారులతో కలసి పర్యటించారు. ఆ ప్రాంతీయులు తాగునీటి సమస్యను వారి దృష్టికి తీసుకురాగా వారు స్పందిస్తూ ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు వెంటనే కుళాయి కనెక్షన్‌ల ద్వారా తాగునీరందించాలంటూ అధికారులకు సూచించారు. 9వ వార్డులోని నాటుకోళ్ల వీధిలో ఉన్న బోరుకు మోటారు అమర్చకపోవడంతో తాము నీటి కోసం ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు వారు స్పందిస్తూ బోరుకు యుద్ధప్రాతిపదికన మోటారును బిగించి ఆ ప్రాంతీయులకు నీటిసౌకర్యం కల్పించాలంటూ అధికారులను ఆదేశించారు. 9వ వార్డు పరిధిలోని పండ్లమండీల ప్రాంతంలో చోటుచేసుకున్న అపరిశుభ్రతను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలంటూ పారిశుధ్య విభాగం అధికారులను ఆదేశించారు. కాగా కమిషనర్ వెంట రాష్ట్ర మంత్రి సోదరుడు మండిపల్లె రాహుల్‌రెడ్డి ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సుధాకర్‌నాయక్, ఏఈ వెంకటక్రిష్ణారెడ్డి, ఆర్ఐ మల్లికార్జునలతోపాటు ఆయా ప్రాంతాల నేతలు పాల్గొన్నారు.



పండ్లమండీల ప్రాంతంలో అపరిశుభ్రతను పరిశీలిస్తున్న కమిషనర్, రాహుల్‌రెడ్డిలు

అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి పెట్టండి

పుల్లంపేట : గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటే మహిళా పోలీసులు ప్రత్యేక దృష్టిపెట్టాలని రాజంపేట సీఐ మంజునాథరెడ్డి అన్నారు. గురువారం స్థానిక పుల్లంపేట పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎర్రచందనం, బెట్టింగ్, మట్కా, పేకాట, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం తదితర అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి తమకు సమాచారం అందిస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట ఎస్ఐ రఘురాం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మహిళా పోలీసులకు సూచనలిస్తున్న సీఐ

కొమ్మల కత్తిరింపులు చేపట్టాలి

మామిడి రైతులకు ఉద్యానశాఖ అధికారిణి సూచన

లక్కిరెడ్డిపల్లె : కాయలు కోసిన 15 రోజులు తరువాత మామిడి కొమ్మల కత్తిరింపు ప్రక్రియ చేపడితే మంచి దిగుబడులు వస్తాయని ఉద్యానశాఖ అధికారిణి నాగమణి పేర్కొన్నారు. గురువారం ఉద్యానశాఖ అధికారి నాగమణి ఆధ్వర్యంలో కోనంపేట బి.ఎర్రగుడి గ్రామాల రైతులకు మామిడి పంటలో కాయలకోత తరువాత ఆచరించాల్సిన సస్యరక్షణ, సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మామిడి కాయలు కోసినప్పటి నుంచి తగు జాగ్రత్తలను పాటించినట్లైతే నాణ్యతతో కూడిన మంచి దిగుబడులు పొందవచ్చన్నారు. కాయలు కోసిన తరువాత 15 నుండి 20 రోజుల వరకు చెట్లకు విశ్రాంతి ఇచ్చిన తరువాత కొమ్మ కత్తిరింపులు చేపట్టాలన్నారు. గుబురుగా పెరిగిన చెట్లలో సూర్యరశ్మి, గాలి లోపలకు ప్రసరించేలా తలపైన కొమ్మలను, తూర్పు, పడమర దిక్కులలో ఉన్న కొమ్మలను, ఎండుపుల్ల, చీడపీడలు ఆశించిన కొమ్మలు, తొడిమ కొమ్మలను, ఎండిపోయిన పూత కాడలను కత్తిరించి తొలగించాలని సూచించారు. కత్తిరింపులు చేసిన వెంటనే కోసిన కొమ్మ భాగానికి, చెట్లు పూర్తిగా తడిచేలా 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని చెప్పారు. తొలకరి వర్షాలు పడగానే వాలుకు అడ్డంగా దున్నాలి. దున్నకాలు చేపట్టడం ద్వారా వర్షపు నీరు భూమిలో ఇంకి తేమ శాతం పెరుగుతుందని దీంతో కలువును నివారించుకోవచ్చన్నారు. 10 సంవత్సరాలు పైబడిన చెట్లకు వర్షాధారం తోటల్లో ప్రతి చెట్టుకు 2 కిలోల యూరియా, 5 కిలోల సూపర్ ఫాస్ఫేట్, 1.5 కిలోల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ వేయాలన్నారు. నీటి వసతి కల్గిన తోటల్లో 1 కిలో యూరియా, 5 కిలోల సూపర్ ఫాస్ఫేట్ 750 గ్రాముల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ చొప్పున వేయాలని సూచించారు. పిందెలు గోలి సైజులో ఉన్నప్పుడు మిగతా 1 కిలో యూరియా 750 గ్రాముల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ వేయాలన్నారు. ఎరువులను చెట్లకు 4 నుంచి 5 అడుగులు దూరంలో చేసిన గాడిలో వేసి మట్టిలో కలిపి నీరు పారించాలి. జూలైలో పచ్చిరొట్టి పైరులైన జనుము, జీలుగ, పెసర, అలసంద, ఉలవలు, పిల్లిపెసర లాంటి పంటలు వేసి పూతదశలో కలియదున్నాలని సూచించారు. జింక్, బోరాన్ ధాతువుల లోపాలను నివారించడానికి 5 గ్రాములు జింక్ సల్ఫేట్, 2 గ్రాముల బోరాన్ లీటర్ నీటికి లేదా ఫార్ములా-4 పొడిని లీటరు నీటికి 5 గ్రాములు చొప్పున కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు నుంచి మూడు సార్లు పిచికారీ చేయాలని వివరించారు. ప్రతి మామిడి రైతు డ్రిప్ పద్ధతిని పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సిబ్బంది ఎం.హరిత. ఒ.సుధ, రైతులు పాల్గొన్నారు.



మామిడి రైతులకు సూచనలు చేస్తున్న ఉద్యానశాఖ అధికారిణి నాగమణి

15న సర్వసభ్య సమావేశం

పెనగలూరు : ఈనెల 15వ తేదీన మండల సర్వసభ్య సమావేశం జరుగనుందని ఎంపీడీఓ హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. సమావేశానికి మండలంలోని అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.


ప్రతి విద్యార్థి మొక్కలు నాటాలి



మామిడి మొక్కలు నాటుతున్న విద్యార్థులు

పెనగలూరు : ప్రతి విద్యార్థి తమ పుట్టినరోజును పురస్కరించుకొని ఒక మొక్కను నాటాలని చక్రంపేట జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు గోపాలకృష్ణ అన్నారు. గురువారం పాఠశాలలో మొక్కలను ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని ప్రతి విద్యార్థి తన పుట్టినరోజును పురస్కరించుకొని ఒక పండ్ల మొక్కను నాటితే తరువాత విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. మామిడి, బాదం, ఉసిరి, కొన్ని పూలచెట్లను నాటితే ప్రతి విద్యార్థి తన గుర్తుగా పాఠశాల పెంచే సాంప్రదాయం వస్తోందన్నారు. చెట్లు నాటి పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని వారు తెలిపారు. గురువారం 8వ తరగతి చదువుతున్న మెహరూన్, 9వ తరగతి విద్యార్థి గోపాల్ సింగ్‌లు తమ పుట్టినరోజు సందర్భంగా మామిడి, సపోటా చెట్లను నాటారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరిప్రసాద్, అన్వర్ బాషా, కృష్ణకుమారి, ప్రమీల, మహేంద్ర, సుదర్శన్, పరిమళ, శ్రీవాణి, పద్మజ, శివ, నరసింహులు, వెంకటరెడ్డి, నాగరాజులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ



అంగన్‌వాడీ రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ

వీరబల్లి : మండలంలోని సోమవరం పంచాయతీలో అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ సచివాలయానని ఎంపీడీఓ కె.రామచంద్రారెడ్డి తనిఖీ చేశారు. అలానే వంగమ్మళ్ల పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రాలు తనిఖీ చేసి మూడు సంవత్సరాలపై వారి పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు నెలకు అందించే 25 గుడ్లు, బాలామృతం, పాలు, కందిబేడలు, నూనె, అటుకులు, రాగిపిండి, చిక్కీలు తనిఖీ చేశారు. పిల్లలకు వండే భోజనాన్ని పరిశీలించారు.

ట్రిపుల్ ఐటీలకు విద్యార్థుల ఎంపిక



వంకన యువంతిక



కొండేటి తేజశ్రీ



బజారు యశ్వంత్



దండు గురుతేజ



ఎస్.జైబా



ప్రణతి



వహిదా

ఓబులవారిపల్లె (రైల్వేకోడూరు) : మండలంలోని వివిధ జిల్లా పరిషత్ పాఠశాలల నుంచి నలుగురు విద్యార్థులు గురువారం ట్రిపుల్ ఐటీలకు ఎంపికయ్యారు. ముఖ్యంగా చిన్న ఓరంపాడు ఉన్నత పాఠశాలకు చెందిన వంకన యువంతిక ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. అలాగే వైకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కొండేటి తేజశ్రీ, బజారు యశ్వంత్, దండు గురుతేజలు నూజివీడు ట్రిపుల్ ఐటీలలో సాధించారు.

రాజంపేట విద్యార్థినులు..

రాజంపేట టౌన్ : స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో గత ఏడాది టెన్త్ చదివిన ముగ్గురు విద్యార్థినులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం జయలక్ష్మి గురువారం ఇక్కడి విలేకరులకు తెలియజేశారు. ఎస్.జైబా అనే విద్యార్థిని టెన్త్‌లో 584 మార్కులు, ఆర్.ప్రణతి 582 మార్కులు, పి.వహిదా 579 మార్కులు సాధించారన్నారు. దీంతో ఈ విద్యార్థినులకు ట్రిపుల్ ఐటీలో చోటు దక్కిందన్నారు. తమ పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థినులు ట్రిపుల్ ఐటీలో సీటు దక్కించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని హెచ్ఎం తెలిపారు. ఉపాధ్యాయుల కృషి ఫలితంగానే ఇది సాధ్యమైందని, వచ్చే ఏడాది జరిగే టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించేలా ఇప్పటి నుంచి తమ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ప్రణాళికలు రూపొందించుకొని బోధనలు ప్రారంభించారన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే చర్యలు

రామాపురం : ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తూ చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని 13 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న వాగులు, వంకలు, గుట్టలు, చెరువులు, కుంటలను ఎవరైనా ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ అన్నారు. గ్రామాలలో భూ ఆక్రమణ జరగకుండా చర్యలు తీసుకోవాలని వీఆర్ఓలకు ఆదేశించారు. గ్రామాలలో నుండి గ్రామ సచివాలయాలకు వచ్చే రైతులు, ప్రజలు వారు తెచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. ఇప్పటికే పలు గ్రామాల నుండి భూ ఆక్రమణ చేస్తున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చాయని వెంటనే ఆయా గ్రామాల వీఆర్ఓలు అక్రమాలు జరగకుండా చూడాలని వారి సూచించినట్లు తెలిపారు. అలాగే అదే విధంగా మట్టి, ఇసుక, అధికారుల అనుమతి లేనిదే తరలిస్తే వారిపై పదివేలు జరిమానా విధిస్తామన్నారు. అవసరం ఉన్న లబ్ధిదారులు తమ రేషన్ కార్డు, ఆధార్‌కార్డు ద్వారా ముందుగా అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీటీ సిద్దేశ్వరరావు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

లక్కిరెడ్డిపల్లె : మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి 83వ జన్మదిన వేడుకలను రామాపురం మండలం సుద్దమళ్ల గ్రామం యర్రంరెడ్డిగారిపల్లిలో గురువారం ఘనంగా నిర్వహించి, మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ వెంకట నారాయణరెడ్డి, దిన్నెపాడు వైఎస్సార్‌సీపీ నాయకులు గజేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు సూరం వెంకటసుబ్బారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మురళీధర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, శివశంకర్, చెన్నారెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, ఆంజనేయులు, ఇంతియాజ్, శ్రీను, ఇలియాజ్, రాఘవరెడ్డిలతోపాటు గ్రామస్తులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



గ్రామస్తులతో కలసి పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి